## సమస్యలు పరిష్కరించాలని వీసీకి వినతి



వీసీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

కూకట్‌పల్లి : జేఎన్‌టీయూలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం వీసీ కిషన్‌కుమార్ రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల హాస్టల్‌లో మంచి నీటి సమస్య, మెస్ సమస్యలను పరిష్కరించాలన్నారు. అదే విధంగా స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వాలని కోరారు. యూనివర్సిటీలలో ధర్నాలు చేయొద్దని ఆదేశించడం సరికాదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, నాయకులు ఎత్తరి రమేష్, రంజిత్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలి



క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 25 : విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి.కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో వైస్ చాన్స్‌లర్ ట్రోఫీ.. అంతర్ కళాశాల క్రీడా పోటీలను వీసీ కిషన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పేరును సంపాదించాలన్నారు. పోటీల్లో పాల్గొన్నప్పుడే క్రీడాకారుడి ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. గెలుపు ఓటములను సహజమని, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎస్. ఎస్. దిలీప్, సీనియర్ ప్రొఫెసర్ బాలు, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ బి కైలాస్ యాదవ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్, రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యదర్శి డి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



వీసీకి వినతి పత్రం ఇస్తున్న బీజేవైఎం నాయకులు

## సమస్యలు పరిష్కరించాలి

హైదర్‌నగర్,మార్చి25(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, సందీప్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం వర్సిటీ వైస్‌చాన్సలర్ కిషన్‌కుమార్‌రెడ్డిని కలిసి వారు వినతి పత్రం అందజేశారు. వర్సిటీలోని హాస్టల్ విద్యార్థుల సమస్యలు, బీటెక్, ఎంటెక్ కోర్సుల్లో నెలకొన్న సమస్యలు, స్పోర్ట్స్ మెటీరియల్ తదితర వాటి గురించి చర్చించారు. కార్యక్రమంలో నాయకులు ఎత్తరి రమేష్, రంజిత్, జయరామ్ పాల్గొన్నారు.

# కబడ్డీ, ఖోఖో పోటీలు ప్రారంభం

● జేఎన్‌టీయూలో అంతర్ కాలేజీల క్రీడాపోటీలు..

హైదరాబాద్ సిటీ, మార్చి25 (ఆంధ్రజ్యోతి): జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో వైస్‌చాన్సలర్ ట్రోఫీ పేరిట అంతర్-కళాశాల క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీకి అనుబంధ కళాశాలల నుంచి పురుషులు, మహిళల కబడ్డీ, ఖోఖో జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. క్రీడా పోటీలను ప్రారంభించిన వీసీ కిషన్ కుమార్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడాపోటీల్లో పాల్గొనడమే గెలుపుతో సమానంగా భావించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమేనన్నారు. జేఎన్టీయూ నుంచి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు విశ్వవిద్యాలయం నుంచి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి దిలీప్, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ కైలాష్ యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్, తెలంగాణ జూడో అసోసియేషన్ సెక్రటరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న వీసీ కిషన్, చిత్రంలో స్పోర్ట్స్ సెక్రటరీ, పీడీ తదితరులు

### 11 నుంచి అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 11 నుంచి 14 వరకు ఉత్సవాలు నిర్వహించాలని జేఎన్‌టీయూ నిర్ణయించింది. ఉత్సవ ఏర్పాట్లపై మంగళవారం వర్సిటీ అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల డైరెక్టర్లతో వీసీ కిషన్‌కుమార్ రెడ్డి సమీక్షించారు. మహిళా సాధికారత, మహిళల హక్కులు, రిజర్వేషన్ వల్ల చేకూరిన ప్రయోజనాలు తదితర అంశాలపై వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణ కోసం అవసరమైన మేరకు కమిటీలు నియమించాలని రిజిస్ట్రార్, రెక్టార్‌లను ఆదేశించారు. వివిధ విభాగాలు, కాలేజీల్లో చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను రిజిస్ట్రార్‌కు అందజేయాలని ప్రిన్సిపాల్స్‌కు, డైరెక్టర్లకు సూచించారు.

## ఈఏపీ సెట్‌తో ఇంజనీరింగ్, అగ్రి, ఫార్మా



## Vice-Chancellor's Trophy kicks off at JNTUH

HYDERABAD: The two-day Vice-Chancellor's Trophy Inter-College Sports Competition began on Tuesday at Jawaharlal Nehru Technological University, Hyderabad (JNTUH). JNTUH Vice-Chancellor Professor T Kishan Kumar Reddy inaugurated various sports events.

Men's and women's kabaddi and kho-kho teams from affiliated and autonomous colleges of JNTUH participated enthusiastically. The competition aimed to promote sportsmanship, team spirit, and physical fitness among students.

# విద్యతో పాటు క్రీడలు కీలక భూమికను పోషిస్తాయి

- జేఎన్టీయూహెచ్ వీసీ
  ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యతో పాటు క్రీడలు కీలక భూమికను పోషిస్తాయని జేఎన్టీయూహెచ్ వైస్-చాన్సలర్ ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లిలోని జేఎన్టీయూ హెచ్‌లో ఈ నెల 25, 26వ తేదిలలో జరిగే వైస్-చాన్సలర్ ట్రోఫీ అంతర్-కళాశాల క్రీడా పోటీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ పాల్గొని విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియంలో పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో జేఎన్టీయూహెచ్ అనుబంధ, స్వయం ప్రతిపత్తి కళాశాలల నుంచి పురుషులు, మహిళల కబడ్డీ, ఖోఖో జట్లు ఉత్సాహపూర్వకంగా పాల్గొన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని, జట్టు భావాన్ని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించామన్నారు. క్రీడలు తన బాల్యాన్ని గుర్తు చేశాయంటూ తన విద్యార్థి దశ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. గెలుపు ముఖ్యం కాదు పాల్గొనడమే గెలుపుతో సమానం అంటూ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. జేఎన్టీయూహెచ్ నుంచి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే ప్రతిభావంతులైన క్రీడాకారులకు విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు క్రీడల్లో రాణించాలని విశ్వవిద్యాలయం ఆకాంక్షించింది. విజేతలకు, పాల్గొన్న విద్యార్థులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ, క్రీడా అభివృద్ధికి విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి ప్రొఫెసర్ ఎస్.ఎస్. దిలీప్, సీనియర్ ప్రొఫెసర్ బాలు నాయక్, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ బి. కైలాష్ యాదవ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్, తెలంగాణ జూడో అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి: వీసీ



క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో వీసీ టీకేకే రెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ టి. కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం వీసీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలను వర్సిటీ ఇండోర్ స్టేడియంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాణించడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని... అది చదువుపై ఆసక్తిని పెంచుతుందన్నారు. వర్సిటీలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. పోటీలు బుధవారం కూడా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకుడు బాలునాయక్, వర్సిటీ క్రీడా కార్యదర్శి ఎస్.ఎస్. దిలీప్, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి కైలాష్‌యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.